ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 26.03.2026 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో విద్య, వైద్యం, స్వచ్ఛత అనే మూడు సూత్రాలతో బస్తీల్లోని పేదలకు చేయూతనందిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

3. భద్రాచలంలో శ్రీరామ నవమి ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని తెలిపారు.

4. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆకాశవాణితో చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలను కోరారు.

**రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనసమండలి హాల్‌లో ముఖ్యమంత్రి ఈరోజు సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల

సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ప్రెస్ నోట్

**కిషన్ రెడ్డి**

హైదరాబాద్, బంజారాహిల్స్ లోని వెంకటేశ్వర నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, గగన్‌మహల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ... ఎన్టీపీసీ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో విద్య, వైద్యం, స్వచ్ఛత అనే మూడు సూత్రాలతో బస్తీల్లోని పేదలకు అండగా ఉంటున్నామని తెలిపారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. దేశంలో ఇంధన నిల్వలకు ఎలాంటి కొరత లేదని, సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు పుకార్లను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పిటిసి, హైదరాబాద్

**తుమ్మల**

భద్రాచలంలో శ్రీరామనవమి ఏర్పాట్లను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భద్రాద్రి రామాలయం అభివృద్ధికి ప్రభుత్వం 351 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేపు భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధితో పాటు భద్రాచలం

పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నట్లు, శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**గవర్నర్**

శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. పునరసు జన్మ నక్షత్రంలో పుట్టిన శ్రీరామ చంద్రుడి జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన పాటించిన విలువలను అందరూ అనుసరించాలని గవర్నర్ కోరారు. ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన తెలిపారు.

డెస్క్

**శోభాయాత్ర - ట్రాఫిక్ ఆంక్షలు**

శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా రేపు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరుగుతుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు జరిగే శోభాయాత్రతో మల్లేపల్లి, నాంపల్లి, మంగళ్ హాట్, బేగంబజార్, అఫ్జల్ గంజ్, అబిడ్స్, కోఠి, చాదర్ ఘాట్, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పోలీసులు తెలిపారు.

డెస్క్

**శ్రీరామ నవమి - జిల్లాలు**

నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలో సిర్సనగండ్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం శ్రీరామ నవమికి ముస్తాబైంది. రేపు శాస్త్రోక్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. అలాగే జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

శ్రీరామ నవమి పండుగ నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా రేపు ఉదయం 6 గంటల నుంచి 24 గంటల పాటు మద్యం షాపులు బంద్ ఉంటాయని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణలో భాగంగా డీజే, డ్రోన్ల వినియోగానికి అనుమతి లేదని సాయి చైతన్య తెలిపారు. గతేడాది నిర్వహించిన మార్గంలోనే శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి శోభాయాత్రను నిర్వహించాలని, కొత్త మార్గంలో నిర్వహించడానికి అనుమతి లేదని తెలిపారు.

పిటిసి, నాగర్ కర్నూల్, నిజామాబాద్

**స్టీఫెన్ రవీంద్ర**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కు కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ఈరోజు ఆయన ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ... పుకార్లు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం జనం ఎక్కువగా పెట్రోల్ బంకుల వద్ద క్యూలు కట్టారని, ఇప్పుడు పరిస్థితి సాధారణ స్థితిలో ఉందని స్టీఫెన్ రవీంద్ర అన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ టీమ్ లు, పోలీసులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. పెట్రోల్, గ్యాస్ సరఫరాలో సమస్యలు, అక్రమాలకు సంబంధించి ప్రజలు.. పౌరసరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు కాల్ చేసి చెప్పాలని సూచించారు.

బైట్ - స్టీఫెన్ రవీంద్ర, పౌరసరఫరాల శాఖ కమిషనర్

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామని, కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

జీఎస్

**ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆకాశవాణి కి చెప్పారు. జిల్లాలో ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

BYTE

పిటిసి, ఖమ్మం

**ములుగు జిల్లా కలెక్టర్**

ములుగు జిల్లాలో వంటగ్యాస్,పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొరత లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. గ్యాస్ కొరత ఉందని వస్తున్న వదంతుల నేపద్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... ములుగు కలెక్టర్

పిటిసి, ములుగు

**జనగణన**

జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండి, ఎలాంటి తప్పులకు తావులేకుండా పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. జనగణన–2027 ఫేజ్-1 గృహ గణన శిక్షణలో పాల్గొన్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఛార్జ్ క్లర్క్ లకు మార్గదర్శనం చేస్తూ, ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయాలని, డేటా సేకరణలో పొరపాట్లు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్లు సూచించారు.

పిటిసి, యాదాద్రి భువనగిరి

**పోచారం శ్రీనివాస్ రెడ్డి**

శిథిలావస్థకు చేరిన బాన్సువాడ పట్టణ కేంద్రంలోని RTC బస్టాండ్‌కు మరమ్మతులు చేయించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు శాసనసభ, కమిటీ హాల్‌లో బస్టాండ్ సమస్యపై మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పోచారం మీడియాతో మాట్లాడుతూ... బాన్సువాడ RTC బస్టాండ్ నుంచి ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌కి వెంటనే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. త్వరలోనే బస్టాండ్ మరమ్మతు పనులు కొనసాగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పిటిసి, కామారెడ్డి

**బీర్ల అయిలయ్య**

రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ, పని భారం పెరిగినా వేతనాల్లో పెరుగుదల లేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీలో అంగన్వాడీ టీచర్ల సమస్యలను గురించి ప్రస్తావించారు. మ్యానిఫెస్టో హామీ ప్రకారం వారికి నెలకు 18 వేల రూపాయల  వేతనం ఇవ్వాలన్నారు. అలాగే PF సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రిటైర్మెంట్ తరువాత పెన్షన్ ఇవ్వాలని అయిలయ్య ప్రభుత్వాన్ని కోరారు.

పిటిసి, యాదాద్రి భువనగిరి

**పోలీసుల ఉచిత వైద్య సేవలు**

ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ఆవరణలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని  చెన్నూరు పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ

సందర్భంగా గ్రామీణ ప్రాంత ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ...

**సౌండ్ బైట్... మంచిర్యాల డీసీపీ భాస్కర్**

**పిటిసి, మంచిర్యాల**

**RAMAGUNDAM CP:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ మంచిర్యాల జిల్లా లో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతోందన్నారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, దాంతో ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.

PTC, MNCL

**కల్తీ ఐస్‌క్రీమ్**

హైదరాబాద్ లోని ముషీరాబాద్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్తీ ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రంపై పోలీసులు దాడులు నిర్వహించారు. కమిషనర్స్ టాస్క్ ఫోర్స్, హెచ్-ఫాస్ట్ (H-FAST) బృందం, జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా బాపూజీనగర్‌లోని ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో కల్తీ ఐస్‌క్రీమ్‌లు, రసాయన రంగులు, గడువు ముగిసిన ముడిపదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా, కల్తీ వ్యాపారం చేస్తున్న ఫ్యాక్టరీ నిర్వాహకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

డెస్క్